ఫిబ్రవరి 4, 2004

## స్థానిక పౌరుల కోసం సరళీకృతమైన 25,000 అమెరికన్ డాలర్ల రెమిటెన్స్ పథకం

కేపిటల్ ఎకౌంట్, కరెంటు ఎకౌంట్ అనే మీమాంస లేకుండా ఇకపై స్థానిక పౌరులు సంవత్సరానికి 25,000 అమెరికన్ డాలర్ల వరకు చెల్లింపును అనుమతించే పథకాన్ని భారతీయ రిజర్వు బ్యాంకు రూపొందించింది.

స్థానిక పౌరులందరూ ఈ పథకం వల్ల లబ్ధి పొందవచ్చు. ఈ పథకం క్రింద క్యాపిటల్ ఎకౌంట్ వ్యవహారంపై గాని, కరెంటు ఖాతా వ్యవహారం గాని లేదా రెండూ కలసి ఉన్న వ్యవహారాల కోసం ఒక క్యాలండరు సంవత్సరంలో 25,000 అమెరికన్ డాలర్ల వరకూ నిరభ్యంతరంగా చెల్లింపులు జరుపుకోవచ్చు. స్థానిక పౌరులు, భారత్ వెలుపల స్థిరాస్తులను, విదేశీ కంపెనీలలో వాటాలను ఇతర ఆస్తులను కొనుగోలు చేసుకోవచ్చు. దీనికి భారతీయ రిజర్వు బ్యాంకు ముందస్తు అనుమతి పొందనక్కరలేదు. ఈ పథకం క్రింద చెల్లింపులు జరపడం కోసం విదేశాల్లో గల బ్యాంకులతో ఖాతాను తెరవడం, నిర్వహించడం మరియు విదేశీ ద్రవ్య ఖాతాలను కలిగి ఉండటానికి భారతీయ రిజర్వు బ్యాంకు ముందస్తు అనుమతి అవసరం లేదు. ఈ పథకం క్రింద అనుమతింపబడిన చెల్లింపులు కోసం, తత్సంబంధమైన ఇతర లావాదేవీలను నెరపుకోవడం కోసం ఈ విదేశీ ఖాతాలను వాడుకోవచ్చు. ప్రస్తుతం అమలులో ఉన్న

వ్యక్తిగత, వాణిజ్య పర్యటనలు, బహుమతి రూపేణా జరిపే చెల్లింపులు, విరాళాలు, వైద్యం, అధ్యయనాల కోసం చేసే చెల్లింపుల కోసం ఉన్న పథకాలకు అదనంగా ఈ సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ఫెమా చట్టం ద్వారా నిషేదింపబడిన లేదా నియంత్రితమైన లాటరీలు, స్వీప్‌స్టేక్స్, నిషేధించబడిన మ్యాగజైన్లు కొనుగోలు వంటి కరెంటు ఎకౌంటు వ్యవహారాలపై చెల్లింపులు ఈ పథకం కింద అనుమతించబడవు. అలాగే, ఫైనాన్సియల్ టాస్క్ ఫోర్సు వారు గుర్తించిన భూటాన్, నేపాల్, మారిషస్, పాకిస్తాన్ వంటి అననుకూల దేశాలు, ప్రాంతాలు లేదా అందలి ప్రమాదకరమైన వ్యక్తులు, సంస్థలకు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఈ పథకం కింద చెల్లింపులు అనుమతించరు. ఇటువంటి వ్యక్తుల సంస్థల వివరాలను భారతీయ రిజర్వు బ్యాంకు - బ్యాంకులకు విడిగా తెలియచేస్తుంది.

ఈ పథకం కింద చెల్లింపులు చేయకోరేవారు - తమ దరఖాస్తులో తమ ప్యాన్ నంబరును విధిగా తెలియ చేయాలి. ఆ చెల్లింపులు తమ సొంత నిధుల నుండి చేస్తున్నామని అధీకృత డీలరు బ్యాంకుకు ధృవీకరించవలసి ఉంటుంది. ఈ విషయంలో అధీకృత డీలరు బ్యాంకులు 'మీ ఖాతాదారును గురించి తెలుసుకోండి' సంబంధమైన నిబంధనలను, ఏంటి మని ల్యాండరింగ్ ' చట్ట నిబంధనలను పాటించవలసి ఉంటుందని వేరుగా చెప్పనవసరం లేదు.

**అజిత్ ప్రసాద్**
మేనేజర్

పత్రికా ప్రకటనః 2003 - 2004/942